Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 337 | హైదరాబాద్ | గురువారం | 22 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-



## గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. 9,10 తేదీల్లో రాజకీయ పార్టీల నుంచి సూచనలు సలహాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురిస్తారు. ఈ మేరకు ఓటరు జాబితా తయారీపై ఈనెల 29న కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించ నున్నారు.




# పారదర్శకంగా..వేగంగా భూసేకరణ

**● ఏరోజుకారోజు...వివరాలు అందించాలి ● దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి ● ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా ● ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు. పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు. ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి-ఆమన్‌గల్-షాద్ నగర్-చౌటుప్పల్ (189.20 కి.మీ.)

వివరాలు 2లో




## బిజెపి సభ్యత్వ నమోదు

# ప్రారంభం

**లాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి**

**హామీలకు సిఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ**

తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21: బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷-దర్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్

వివరాలు 2లో




## రేవంత్ చిల్లర భాషతో అటెన్షన్ డైవర్ట్

**మేం రైతుల పక్షాన రణం చేస్తామన్న కెటిఆర్**

**తెలంగాణవీణ/హైదరాబాద్,ఆగస్టు 21:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర భాషపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సీఎం ఏదో ఒక చిల్లర భాష మాట్లాడి అటెన్షన్ డైవర్ట్ చేయడానికి చూస్తారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఒక టాక్టిక్ అలవాటైంది. అది అటెన్షన్, డైవర్షన్ టాక్టిక్. ఏదో చిల్లర భాష, బజారు భాష మాట్లాడాలి. దాని వైపు దృష్టి మరల్చాలి. దరిద్రం ఏందంటే

వివరాలు 2లో

# రుణమాఫీ పథకం అమలు కాని రైతు సమస్యల పరిష్కారంపై వ్యవసాయ అధికారులతో ప్రత్యేక చర్యలు

**● రుణమాఫీపై రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు వ్యవహరించాలి ● రుణమాఫీపై వ్యవసాయ శాఖ అధికారులకు పోన్ సంభాషణలో మంత్రి తుమ్మల దిశా నిర్దేశం ● కేంద్ర ,రాష్ట్ర వ్యవసాయ అనుబంధ పథకాల పై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**



**తెలంగాణవీణ/హుస్నాబాద్,ఆగస్టు21:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులకు రుణమాఫీ పథకం అమలు కానీ సమస్య పరిష్కారానికి అధికారులు పిర్యాదులు తీసుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ అధికారులు ఏవో, ఏఈవో , హార్టికల్చరల్ ఆఫీసర్ల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తమ ప్రభుత్వం ఇప్పటికే మూడు దశల్లో లక్ష ,లక్షా 50 వేలు,2 లక్షల వరకు రైతు రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 34,886 మంది రైతులకు రూ 269.6 కోట్ల రూపాయలు విడుదలయ్యాయన్నారు. రుణమాఫీ పై రైతుల ఆందోళనలు నివృత్తి చేయాలని ,వారి సమస్యల పరిష్కారానికి అవగాహన కల్పించాలనీ సూచించారు. రుణమాఫీ పూర్తి అయిన రైతులు లబ్దిదారులతో సానుకూల దృక్పథం వచ్చేలా సమావేశాలు ఏర్పాటు చేయాలని గతంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ చేసిందనే విషయాన్ని ప్రజల్లో తెలియ జేయాలని సూచించారు. రైతులు ఎలాంటి పిర్యాదులు తెచ్చిన వ్యవసాయ అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు రుణమాఫీ విషయంలో బ్యాంక్ అధికారులతో ఇబ్బందులు తలెత్తితే అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు సహాయకంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల పై ప్రతి రైతు వేదిక ఆధారంగా వ్యవసాయ , ఉద్యాన వన , సేరికల్చర్ అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన 209 జీవో ను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ కాలువల నిర్మాణం పూర్తి కావడానికి 431.50 కోట్లు విడుదల చేసిందనే అంశాన్ని గ్రామాల్లో రైతుల దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు. వచ్చే సీజన్ లోపు గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల ద్వారా నీళ్ళు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.రుణమాఫీ కానీ రైతులు ముఖ్యమంగా 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న వారు ,2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి వర్తించదన్నారు. దీనిని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. 2 లక్షల పైన రుణం ఉన్న వారే అధికంగా ఉన్నారని వారి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై త్వరలోనే నియమ నిబంధనలు రానున్నాయన్నారు. ప్రతి మహిళా మహిళా సంఘాల్లో భాగస్వామ్యం ఉండాలని కోరారు.త్వరలోనే వారితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మాది వ్యవసాయ కుటుంబం అని రైతులకు ఏ ఇబ్బందులూ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. రేషన్ కార్డులు లేకుండా రుణమాఫీ కానీ వారి సమస్యలు అధికంగా వస్తున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అధికారులతో పోన్ సంభాషణ లో మాట్లాడారు. రుణమాఫీ కి సంబంధించి వస్తున్న సమస్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రైతు రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య వస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమావేశం అనంతరం వ్యవసాయ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు.సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బోలిషెట్టి శివయ్య , ఏవోలు, ఏఈవోలు ,హార్టికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ హౌజ్ కూల్చొద్దంటూ హైకోర్టులో కేటీఆర్ పిటిషన్....

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21:** అక్రమ నిర్మాణాలపై కాంగ్రెస్ సర్కార్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన కట్టడాలను కూల్చేస్తు వస్తుంది. ఈ క్రమంలో కేటీఆర్ ఫామ్ హౌస్ కూడా కూల్చేస్తారనే వార్తలు ఉపంచుకున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 111 జీవోను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిన జన్వాడ ఫామ్ హౌస్ ను సైతం కూల్చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కాగా ఫామ్ హౌస్ పై అందిన ఫిర్యాదులపై ఆయా ఫామ్ హౌస్ నిర్మాణాల కోసం ఏఏ శాఖల నుంచి అనుమతులు ఇచ్చారనే కోణంలో హైడ్రా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అప్పట్లో అధికారులు ఇచ్చిన అనుమతుల మేరకే నిర్మాణాలు జరిగాయా? లేకపోతే జీవో 111 ను ఉల్లంఘించారా? అనే కోణంలో హైడ్రా అధికారులు హెచ్ఎండీఏ, పీసీబీ, ఇరిగేషన్ శాఖల నుంచి నివేదిక కోరినట్లు సమాచారం.కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌజ్ రగడ హైకోర్టుకు చేరుకుంది. జన్వాడ ఫామ్ హౌజ్ కూల్చొద్దంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. రియల్టర్ ప్రదీప్ రెడ్డి ?హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే FTL పరిధిలో ఉన్న కట్టడాలపై హైడ్రా కొరడా ఝులిపించింది. జన్వాడ ఫామ్ హౌజ్ FTL పరిధిలో ఉండటం.. కూల్చివేసే అవకాశం ఉండటంతో ముందస్తుగా ప్రదీప్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.



## కన్నయ్యనాయుడుని సన్మానించిన చంద్రబాబు




## రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా



## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నా మన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

## రేవంత్ చిల్లర భాషతో అటెన్షన్ డైవర్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆయనే మాట్లాడే బూతు మాటలు, కేసీఆర్‌ను తిట్టినవి చూపించి పైశాచిక ఆనందం పొందే కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయి.. అదో రోగం ఉంది కొన్ని మీడియా సంస్థలకు. ఎందుకంటే వాళ్లకి తెలంగాణ ఇష్టం లేదు.. అస్థిత్వం ఇష్టం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఇక కేసీఆర్‌ను తిడితే సంకలు గుద్దుకుంటూ, బాగా తిట్టిండు అని సంబురపడే కొందరు సన్నాసు లకు చెబుతున్నాను.. మేం అటెన్షన్ డైవర్ట్ కాము. మేం బరాబర్ రైతులతోనే ఉంటాం. కానీ ఇష్యూస్ డైవర్ట్ చేయడానికి రేవంత్ రెడ్డి ఎంత చిల్లరగా మాట్లాడిన, ఎంత బజారు భాష మాట్లాడిన, తన వికృత స్వరూపాన్ని ఎంత బయట పెట్టుకున్నా.. మేం రైతు ల కోసమేరణంచేస్తాంరైతులతోనేఉంటాంఅని కేటీఆర్ తేల్చిచెప్పారు

## తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సిద్ధం బచ్పన్ మన బచావో ఆందోళన్...



**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21:** మంత్రి సీతక్క తో భేటీ అయిన పిల్లల హక్కుల కోసం నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థి నేతృత్వంలో పనిచేస్తున్న బచ్పన్ బచావో ఆందోళన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీమతి సంపూర్ణ బెహరా, ధనంజయ్ తింగాల్, ప్రతినిధులు వి ఎస్ శుక్లా, చందన, వెంకటేశ్వర్లుబాల కార్మికులు, బాల్య వివాహాలకి వ్యతిరేకంగా పని చేస్తున్న బచ్పన్ బచావో ఆందోళన్‌తమ కార్యక్రమాల వివరాలను మంత్రిగా వివరించిన ప్రతినిధులుబాలల హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందించిన ప్రతినిధులుకైలాష్ సత్యార్థి రాసిన పుస్తకాన్ని మంత్రి సీతక్కరించిన ప్రతినిధులుతెలంగాణ ప్రభుత్వం తో కలిసి పనిచేయడానికి ఆసక్తి కనబరిచిన బచ్పన్ బచావో ఆందోళన్.

## యువ నాయకులు విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ జక్కుల

**తెలంగాణ వీణ/హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 21 :** కాజీపేట 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కార్యాలయంలో 62వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దపల్లి విజయ్ జన్మదిన సందర్భంగా, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి విజయ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శివరం, మురళి, చోటు, బొంద్యాల్, రమేష్, బబ్లు, పాల్గొన్నారు.



## పారదర్శకంగా..వేగంగా భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

**- రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సిఎం - యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21:** సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి



లక్ష్మీ నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ నీది కాకుంటే యాగీ ఎందుకు చేశావ్

**- పేదల ఇళ్లను కాదు..దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి - పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21:** జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టా÷-గ్గ÷ట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ



జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

# 2 లక్షల రుణమాఫీ అమలు చేశాం

**- అందని వారు అధికారులను సంప్రదించాలి**

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**

**తెలంగాణ వీణ/ఖమ్మం,ఆగస్ట్21:** రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు.. వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ మొసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు. రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే.. వాటిని సరిదిద్దే ప్రక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31వేల కోట్లు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి' అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.



# కన్నయ్యనాయుడుని సన్మానించిన చంద్రబాబు

**తెలంగాణ వీణ/అమరావతి,ఆగస్ట్21:** ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు, రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. వెలగపూడి సచివాలయంలో కన్నయ్య నాయుడుకి శాలువా కప్పి జ్ఞాపిక అందించి అభినందించారు. వరద పోటుతో ఇటీవల తుంగభద్ర జలాశయ 19వ గేటు కొట్టుకపోయింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించేందుకు కన్నయ్య నాయుడికి ఫోన్ చేసి అక్కడకు వెళ్లాలని కోరారు. పరిస్థితిని గాడిన పెట్టేందుకు ఎంతో శ్రమించిన కన్నయ్య నాయుడు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలోనే ఏపీ, కర్నాటక అధికారుల సహకారంతో స్టాప్ లాగ్ గేటు విజయవంతంగా అమర్చారు. దీంతో సుమారు 30 టీఎంసీల నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కన్నయ్య నాయుడిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. ప్రాజెక్టులో నీరు ఉండగానే స్టాప్ లాక్ గేటు అమర్చి నీరు వృధా కాకుండా రైతాంగానికి ఎంతో మేలు చేశారని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం తరపున కన్నయ్య నాయుడుకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్

**- దేశంలో అముందస్తు చర్యలకు దిగిన కేంద్రం**

**- కరోనా అంత ప్రమాదకారి కాదన్న ఆరోగ్య సంస్థ**



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 21 :** మంకీపాక్స్ వేగంగా వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతోంది. పొరుగుదేశాల్లోనూ కేసులు నమోదవడంతో... కేంద్రం మరింత అప్రమత్తమైంది. దాయాది దేశం పాకిస్తాన్‌లో నాలుగు కేసులు నమోదయ్యాయి. అంతేకాదు.. పాక్ ఆక్రమిత కశ్మీర్ లోనూ ఒక ఎంపాక్స్ కేసు వెలుగుచూసింది. సౌదీ నుంచి పీఓకే కి వచ్చిన ఒక వ్యక్తిలో మంకీపాక్స్ లక్షణాలు కనిపించాయి. దీంతో.. కేంద్రం హైలర్ట్ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులు, దేశ సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు చేపడుతోంది. ఎంపాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఊరటనిచ్చే విషయం చెప్పింది. కోవిడ్‌లా... మంకీపాక్స్ ప్రమాదకర వైరస్ కాదని తెలిపింది. ఈ వైరస్ వ్యాపిని నియంత్రించే అవకాశాలు ఉన్నాయిని చెప్పింది. కోవిడ్ సమయంలో వ్యవహరించినట్టే.. ఎంపాక్స్ విషయంలోనూ అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని.. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయగలిగితే.. ఎంపాక్స్‌ను కూడా తరిమేయొచ్చని చెప్పింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. మంకీపాక్స్ లక్షణాలతో వచ్చే ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. దేశంలో ఎంపాక్స్ కేసులు బయటపడితే.. చికిత్స కోసం మూడు ఆస్పత్రులను నోడల్ వైద్య కేంద్రాలుగా ప్రకటించారు. వాటిలో ఢిల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రి ఒకటి. రెండోది సఫ్దర్‌గంజ్ ఆస్పత్రి, మూడోది లేడీ హార్డింగ్ హాస్పిటల్. ఈ ఆస్పత్రుల్లో.. మంకీపాక్స్‌కు చికిత్స అందించనున్నారు. అందు కోసం ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రాల్లోనూ నోడల్ కేంద్రాలను గుర్తించి... ఎంపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. భారత్ దేశంలో గతంలో ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అయితే... ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతున్న ఈ దశలో కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. గత ఏడాది జులై నాటికి.. దేశంలో 27 మంకీపాక్స్ కేసులు ఉన్నాయని... పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సింగ్ బఘేల్ ప్రకటించారు. ఈ 24లో... 15 కేసులు ఢిల్లోలో... 12 కేసులు కేరళలో ఉన్నట్టు చెప్పారు. అయితే... ఇప్పుడు మళ్లీ వైరస్ విజృంభిస్తోంది. ఎంపాక్స్ ప్రమాదకరంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ క్రమంలో.. దేశంలో మళ్లీ ఎంపాక్స్ కేసులు విజృంభించే అవకాశాలు ఉన్నాయి. అందుకే కేంద్రం అలర్ట్ అయ్యింది. వ్యాధి లక్షణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని... వైరస్‌ను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఫోకస్ పెట్టింది. దేశంలో వైరస్ వ్యాపి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల ట్రావెల్ హిస్టరీని నమోదు చేయడం చాలా అవసరం. ముఖ్యంగా.. ఎంపాక్స్ కేసులు ఎక్కువగా ఉన్న దేశాల నుంచి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వాళ్లలో ఎవరికైనా ఎంపాక్స్ లక్షణాలు అంటే... జ్వరం, ఒంటిపై దద్దర్లు వంటిని ఉన్నాయేమో టెస్ట్ చేయాలని. అందుకు.. ఎయిర్‌పోర్టుల్లో టెస్టింగ్ సెంటర్లు పెంచాలి. మంకీపాక్స్ సోకిన వాళ్లకు కనిపించే ముఖ్యమైన లక్ష్యం ఒంటిపై దద్దుర్లు. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, వెన్నునొప్పి, మనిషి బలహీనపడటం, రోగ నిరోధక శక్తి తగ్గడం వంటివి ఉంటాయి. ఒంటిపై దద్దుర్లు పండుగా మారి... చీముతో నిండిన గాయంగా మారుతుంది. పుండ్ల మానిపోయి కొత్త చర్మం ఏర్పడే వరకు.. ఈ వ్యాధి ఇతరకు వ్యాపించే అవకాశం ఉంటుంది. కొంతమందిలో ఒంటిపై దద్దుర్లు ముందుగా కనిపిస్తే... మరికొందరిలో మరో లక్ష్యం బయటపడుతుంది. వ్యాధి సోకిన వారికి సన్నిహితంగా ఉంటే... వారిలో వారం రోజుల్లో వైరస్ లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో 21 రోజుల్లో కూడా కనిపించవచ్చు. వైరస్ సోకిన తర్వాత రెండు నుంచి నాలుగు వారాల పాటు.. వ్యాధి లక్షణాలు ఉంటాయి.

# అదుపులోకి రాని బంగారం ధరలు

**- యధావిధిగా ధరల పెరుగదల**

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 21 :** దేశంలో బంగారం ధరలు దూసుకు పోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ.. తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72వేలు దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 80 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అయితే దానికి భిన్నంగా బంగారం ధర క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా బుధవారం బంగారం ధరలో తగ్గుముఖం కనిపించింది. దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్ తగ్గింది. దేశరాజధాని ఢిల్లీలో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 66,7400కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,790వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. ? ఇక చెన్నైలో ఈరోజు 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,590, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640గా ఉంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరల విషయానికొస్తే హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. అలాగే విజయవాడతో పాటు విశాఖపట్నంలోనూను ఇవే ధరలు కొనసాగు తున్నాయి. ఒగారం ధర తగ్గితే.. వెండి ధరలో మాత్రం పెరుగుదల కనిపించింది. బుధవారం కిలో వెండిపై రూ. 100 వరకు పెరిగింది. దీంతో దేశ



రాజధాని ఢిల్లీతో పాటు.. కోల్‌కతా, జైపూర్ వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 87,100గా ఉంది. ఇక ముంబయి, పుణెలో కూడా కిలో వెండి రూ. 87,100 వద్ద కొనసాగు తోంది. అయితే.. చెన్నైతోపాటు హైదరాబాద్, విజయవాడ, విశాఖలో కిలో వెండి ధర గరిష్టంగా రూ. 92,100 వద్ద కొనసాగుతోంది.

# అభయం ఇస్తూ..ఆశీర్వదించేలా..

**- హ్యూస్టన్ హనుమత్ విగ్రహం**

**తెలంగాణ వీణ/హ్యూస్టన్,ఆగస్టు 21:**అమెరికాలోని హ్యూస్టన్ నగరం..దివ్య సాకేతంగా మారింది. ఆంజనేయ నామ స్మరణతో మారుమోగింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో..హ్యూస్టన్ నగరంలోని దివ్య అష్టలక్ష్మి ఆలయంలో భవ్యమైన అభయ హనుమాన్ విగ్రహం ఆవిష్కృతమైంది. స్టాట్యూ ఆఫ్ యూనియన్‌గా వ్యవహరిస్తున్న 90 అడుగుల అభయ హనుమాన్ విగ్రహం.. అమెరికాలో మూడో అతిపెద్ద విగ్రహంగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడీ విగ్రహం దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఈశ్వర చైతన్యం రాముడి రూపంలో పరమాత్మగా ఆవిష్కారమైతే.. ఆ దైవీగుణ సంపన్నతను లోకానికి చాటి చెప్పడానికి హనుమంతుడు అవతరించాడని జీయర్ స్వామి ఉపదేశించారు.. వేద హృదయమై రామాయణం భాసిల్లితే.. ఆ వేద ధర్మాన్ని ప్రతిఫలింపజేయడానికి వేదమూర్తిగా వాయుపుత్రుడు వ్యక్తమయ్యాడు. ఇప్పుడు పవనసుతుడు హ్యూస్టన్ నగరంలో 90 అడుగుల మహా విగ్రహమై భాసిల్లుతున్నాడు. అగ్రరాజ్యం నుంచి సనాతన భారత ఆధ్యాత్మిక వైభవాన్ని లోకానికి చాటుతున్నాడు. సీతారాముల కథను సుందరమయం చేసినవాడు హనుమంతుడు. సీతారాములను కలిపిన సేతువు ఆంజనేయుడు! హ్యూస్టన్ వేదికగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ఆవిష్కృతమైన అభయ హనుమాన్ విగ్రహం కూడా.. చైతన్య రూపమై..వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది. భక్తి భావన, కార్యసాధన, ఆత్మశోధన, నిరుపమాన స్వామి ఆరాధనలకు సాకార రూపం.. ఆంజనేయుడు! రామ కార్య నిర్వహణలో నిబద్ధతను చాటినవాడు హనుమంతుడు. సీతా శోకాన్ని నివారించి, ఆమెకు ఆనందాన్ని



అందించిన ప్రసన్న మూర్తిగా ఆంజనేయుడు వర్ధిల్లాడు. ఇలా ఎందరో జీవితాలకు సుందరత్వాన్ని ఆపాదించిన దివ్య సుంద రుడు- హనుమంతుడు. ఇప్పుడా సుందర చైతన్యతత్వం..అభయ హనుమాన్ రూపంలో హ్యూస్టన్ నగరంలో ఆవిష్కృతమైంది. భక్తి తత్పరతకు ప్రతిరూపంగా మారుతి కొలువుదీరాడు. హ్యూస్టన్ అష్టలక్ష్మి ఆలయ వేదికగా..90 అడుగుల ఎత్తులో.. యావత్ లోకానికి హనుమంతుడు అభయ హస్తం ఇస్తున్నట్టుగా ఉంది ఆ దివ్య తేజస్సు! సకల గుణ సమన్వ య రూపధారిగా, అఖిల దేవతా శక్తుల ఏకీకృత వజ్రాంగ దేహుడిగా రామాయణంలో హనుమను వాల్మీకి మహర్షి దర్శించాడు. శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి అమృత హస్తాలతో లోకార్పణ కావించిన 90 అడుగుల స్టాట్యూ ఆఫ్ యూనియన్ కూడా.. యావత్ ప్రపంచాన్ని ఏకం చేసే సనాతన చైతన్యంతో.. పంచభూతాల తేజస్సుతో..భారతీయ వసుధైక కుటుంబ భావనకు ప్రతీకగా భాసిల్లుతోంది. పంచ మహా శక్తుల సమన్వయంతో ఆంజనేయుడు పరిఢవిల్లుతున్నాడు. ప్రతికూల సంహార శక్తికి నృసింహతత్వాన్ని.. జ్ఞాన గరిమకు హయగ్రీవ అంశను.. అనంత వేగశక్తికి గరుత్మంతుడిని.. ఆపదుద్దారక తత్వానికి వరాహమూర్తిని.. శ్రేయో సంధాయకతకు వానర రూపాన్ని.. విరాట్ రూప హనుమ తనలో నిక్షిప్తం చేసుకున్నాడు. లంక అనే శ్రీనగరిలో శ్రీచక్ర రాజ నిలయగా భాసిల్లే సీతామ హాలక్ష్మిని.. తన సాధనా పటిమతో, అనిర్వచనీయ తపోదీక్షతో దర్శించి, తరించాడు. అందుకే హనుమను.. మహాదేవీ అనుగ్రహ భవ్య రూపుడిగా.. కపిల తంత్రం అభివర్ణించింది. సత్య చైతన్య రూపమై..వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి స్టాట్యూ ఆఫ్ యూనియన్ దోహదం చేస్తుంది.

# 50 లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యం

**- కదనరంగంలోకి దిగుతున్న బిజెపి గణం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 21 :** కేంద్రంలో మూడోసారి అధికారం దక్కించుకున్నాక సంస్థాగత ఎన్నికలపై బిజెపి నేతలు దృష్టి సారించారు. కమలం పార్టీలో సంస్థాగత సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంతో దీన్ని ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్‌పై ఢిల్లీలో వర్క్ షాప్ జరిగింది. సభ్యత్వ నమోదుపై శిక్షణ ఇచ్చారు. సభ్యత్వ నమోదు విధివిధానాలు పార్టీ నాయకత్వం ప్రకటించింది. బుధవారం తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభం అయ్యింది. సభ్యత్వ నమోదుకు సంబంధించి తెలంగాణలో 12 మందితో ఓ కమిటీనీ కూడా నియమించారు. ఇందులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులతో పాటు పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. తెలంగాణలో సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి సంస్థాగత కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ డ్రైవ్‌ను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 25 వరకు మొదటి విడత, అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు రెండో విడత సభ్యత్వ నమోదు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక క్రియాశీల సభ్యత్వం నమోదును అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 31 వరకు ఉండే ఛాన్స్ ఉంది. నవంబర్ 1 నుంచి నవంబర్ 10 వరకు ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వం రిజిస్టర్ తయారీ చేస్తారు. తర్వాత మండల కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షుల ఎన్నిక వరస క్రమంలో నిర్వహిస్తారు. ఆపై రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక డిసెంబర్?లో జరిగే అవకాశం కనిపిస్తోంది. దేశంలో సగానికిపైగా రాష్టాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక పూర్తయితే జాతీయ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు నేరుగానే అధ్యక్షుల ఎంపిక చేస్తున్న కమల అధినాయకత్వం.. మిగిలిన రాష్ట్రాలకు తొందరపడకుండా ఎన్నిక పక్రియ ద్వారానే అధ్యక్షుల ఎంపిక పూర్తే చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి కిషన్ రెడ్డి రెండోసారి కేంద్రమంత్రి కావడంతో ఆయన ప్లేస్?లో కొత్త అధ్యక్షుడు వస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. పలువురి పేర్లు కూడా రేసులో ముందున్నాయని. మరికొంత మంది పేర్లు కన్ఫర్మ్ అయ్యాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. అవే పేర్లతో సంస్థాగత ఎన్నికల్లోనే కొత్త అధ్యక్షుని ఎన్నిక ఉంటుందని పార్టీనేతలు అంటున్నారు.

# ఎపిలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

**- కసరత్తు ప్రారంభించిన రెవెన్యూ శాఖ**

**- గతంలో మాదిరి తప్పులు లేకుండా చర్యలు**

**తెలంగాణ వీణ/అమరావతి,ఆగస్టు 21 :** రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు మొదటి వారంలో ప్రారంభించనున్న రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ చిహ్నంతో భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇందు కోసం 34 లక్షల పాస్ పుస్తకాలు అవసరమవుతాయని ప్రభుత్వం ఇండెంట్ పెట్టినట్లు సమాచారం. గత వైసిపి ప్రభుత్వం జగన్ బొమ్మతో పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో విస్తీర్ణం, భూ యజమాని పేర్లతోపాటు పలు అంశాల్లో తప్పులు నమోదైనట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. దీంతో పట్టాదారు పాస్ పుస్తకాల్లో దొర్లిన తప్పులకు సంబంధించి సిసిఎల్ఏ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తూ తప్పులు ఎక్కడ దొర్లాయనే అంశాన్ని రెవెన్యూ సిబ్బంది నిశితంగా పరిశీలించే పనిలో నిమగమయ్యారు. ముఖ్యంగా అసైన్డ్, దేవాదాయ భూములు, భూ ఆక్రమణలు, రికార్డుల ట్యాంపరింగ్, వెబ్‌ల్యాండ్‌లో భూ యజమానుల పేర్ల మార్పు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు ప్రజల నుంచి భారీగా రావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. రెవెన్యూ సిబ్బంది తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్ది కొత్త పాస్ పుస్తకాలను మంజూరు చేయకపోతే భవిష్యత్తులో భూ సమస్య ఇంకా తీవ్రమవుతుంది. వెబ్‌ల్యాండ్‌లో భూ యజమానుల పేర్లు తప్పుగా నమోదు చేయడం, విస్తీర్ణంలో తేడాలు పరిష్కరించలేదనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. రెవెన్యూ సదస్సుల్లో వైసిపి ప్రభుత్వం 22(ఎ) నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములు, అసైన్డ్ భూములు, ఇనామ్, షరతుల గల పట్టా భూములకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా పలు ప్రాంతాల్లో మినహాయించినట్లు ప్రజా దర్బార్‌లో పెద్దయెత్తున ఫిర్యాదులు అందుతున్నాయి.

## బంగారు పతకం సాధించిన విద్యార్థినిని అభినందించిన మంత్రి



**తెలంగాణ వీణ/మంథని,ఆగస్టు 21:** హర్యానా రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటె పోటీల్లో జపాన్ సితోరియు కరాటే లో మంథని పట్టణానికి చెందిన విద్యార్థిని మెట్టు హాసిని అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది.కరాటే శిక్షకులు రాష్ట్ర కాయ్ రిఫరీ కమిషన్, కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటో రియు కరాటే అకాడమీ లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని మెట్టు హాసిని ని బుధవారం రోజున తెలంగాణ ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బంగారు పతకం సాధించడానికి కృషి చేసిన కరాటే మాస్టర్ కావేటి సమ్మయ్య ను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అభినందించారు.

## కోవర్టుల పై మావోయిస్టుల డేగ కన్ను



**తెలంగాణ వీణ/మేడ్చల్:** నర్సింగ్ విద్యార్థి పల్లెపాటి రాధను హతమార్చిన మావోయిస్టులు ఆరేళ్ల క్రితం మావోయిస్టు పార్టీలో చేరిన రాధ అలియాస్ నీల్సో..పోలీసులకు కోవర్టుగా మారిందని సమాచారంతో హత్య చేసిన మావోయిస్టులు లేఖలో పేర్కొన్న మావోయిస్టు పార్టీ.3 నెలల క్రితమే రాధ పై అనుమానం తో కమాండర్ బాధ్యతల నుంచి తొలగించ మన్నారు.రాధ పార్టీ కీలక సమాచారాన్ని ఇంటెలిజెన్స్ పోలీసులకు వెల్లడించిందంటూ మావోయిస్టు పార్టీ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిర్లక్ష్యంగా నిర్మాణ పనులు



**తెలంగాణ వీణ/కాటారం ప్రతినిధి:** కాటారం రోడ్డు మరమత్తు పనులను నిమ్మకు నీరెత్తినట్లు చేస్తున్నారని ప్రజలు అధికారుల పట్ల వాహన చోదకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దన్వాడ శంకరంపల్లి, దేవరంపల్లి,గ్రామం నుండి ఈ రోడ్డున ఎన్నో వ్యక్తిగత వ్యవసాయ పనులకి నిత్యం వెళ్ళుతూ ఉంటారు.రోడ్డు మిద దుమ్ము లేవకుండా కనీసం జాగ్రత్త చర్యలు మరిచారని బాటసారులు భావిస్తున్నారు. వాటర్ ట్యాంకర్లు తో వాటర్ కూడ కొట్టడం లేదు. దాని వల్ల దుమ్ము రోడ్డు ప్రక్కన ఉన్న పత్తి చెన్లు దుమ్ముతో చెడిపోతున్నాయని దానివల్ల వ్యవసాయ దారులు నష్టపోయి ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు.కాళేశ్వరం నుండి సిరోంచకు, మహారాష్ట్ర, గడిచిరోల్లి రాష్ట్రాలకు లింక్ గా ఉన్నా హైవే ఇలా అసంపూర్తిగా ఉండటం వలన ప్రయాణికులు చాల ఇబ్బందిగా గమ్యస్థానాలకు చేరుతున్నారన్నారు. ఆర్ఎండి డిపార్ట్మెంటు భాధ్యతగ అధికార యంత్రాంగం చొరవ తీసుకోని ప్రయాణదారులకి ఏ లాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఈ రోడ్డు మార్గం ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు దానికి ఆర్ అండ్ డి అధికార పాలకవర్గం బాధ్యత వహించవలసి వస్తుందని ప్రజలు భావిస్తున్నారు..



# అక్రమ ఇసుక రవాణా అందరికీ ప్రమాదకరం..

**- అవసరమైతే రాజకీయాల నుండి తప్పుకుంటా కానీ అవినీతికి తలవోగ్గేది లేదు.. - పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ.చింతకుంట విజయరమణ రావు**

**తెలంగాణ వీణ/సుల్తానాబాద్:** పట్టణంలోని ఎస్.ఆర్ గార్డెన్ లో బుధవారం రోజున మానేరు పరివాహక ప్రాంత ఇసుక ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో ఆత్మీయ, అవగాహన సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం, స్థానిక అవసరాల కోసం, పేద, మధ్యతరగతి ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి భారం కాకూడదు అనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఫ్రీ ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం ఇసుక రీచ్ లను ఏర్పాటుచేసి లారీల ద్వారా ఇసుకను హైదరాబాద్ వంటి నగరాలకు విచ్చలవిడిగా పంపించి సొమ్ము చేసుకుందని విమర్శించారు. అలాగే స్యాండ్ టాక్స్ విధానం ద్వారా స్థానిక అవసరాలకు కూడా ప్రజలపై భారం మోపిందన్నారు. సాండ్ టాక్స్ విధానంలో ఎస్.ఆర్.ఓ లు ఇష్టానుసారంగా ఇసుక రవాణాకు అక్రమ అనుమతులు ఇచ్చి పెద్ద దందా నడిపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ సమస్యలు అన్ని అధిగమించి ప్రజలకు ఫ్రీ ఇసుకను ఇస్తామని, లారీల ద్వారా ఇసుక రవాణాను జరపబోమని హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తాను ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లవారి నుంచే ఇసుక లారీలను కట్టడి చేయడం, ఫ్రీ ఇసుకను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే కొంతమంది అతి ఆపేక్ష వల్ల లారీల ద్వారా ఇసుక తరలింపు జరుగుతోందని చెప్పారు. ఈ వ్యవహారం వల్ల ఫ్రీ ఇసుక విధానానికి ఆటంకాలు ఏర్పడి, తిరిగి శ్యాండ్ టాక్స్ విధానాన్ని అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ నిర్ణయించారని తెలిపారు. అక్రమంగా ఇసుక డంపులు ఏర్పాటు చేయడం, లారీల ద్వారా ఇసుకను పంపడం, రాత్రుల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా సాగించడం వంటి చర్యల వల్ల జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తిరిగి తాను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మరొక అవకాశం ఇవ్వాలని కోరగా అంగీకరించారని, అయితే, ట్రాక్టర్ యజమానుల తరపున అక్రమ రవాణా చేయమని బాధ్యత వహించి లెటర్ ఇవ్వాలని కలెక్టర్ కోరినట్టు చెప్పారు. దీనికి అంగీకరించి తాను కలెక్టర్ కి లెటర్ ఇస్తున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన లెటర్ ను ట్రాక్టర్ యజమానుల సమక్షంలో ఆర్డీవో కి అందజేశారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా చేయాలని అధికారులు నిర్ణయించారని చెప్పారు. నిర్ణయాన్ని ఎవరు అతిక్రమించినా ఇక తాను బాధ్యత వహించబోనని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఉన్న పాలకులు, స్థానిక అధికార యంత్రాంగం ఇసుక రవాణా చేస్తూ పబ్బం గడుపుకున్నారని, తాను మాత్రం అవినీతికి పాల్పడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.



అలాంటి పరిస్థితి వస్తే అవసరమైతే రాజకీయాల నుండి తప్పుకుంటానని ఎమ్మెల్యే విజయరమణ రావు భావోద్వేగం తో పేర్కొన్నారు. అవినీతికి తల ఒగ్గేది లేదని స్పష్టం చేశారు. మానేరు వాగును కాపాడుకుంటేనే భావితరాలకు ప్రకృతి సంపద లభిస్తుందని, లేకుంటే మానేరు గుల్ల అయి అందరికీ చెడ్డ పేరు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే చేతులు జోడించి అభ్యర్థించారు. అంతకుముందు పలువురు ట్రాక్టర్ యజమానులు మాట్లాడి ఫ్రీ ఇసుక విధానం తీసుకువచ్చి ఎమ్మెల్యే విజయరమణ రావు అందరికీ న్యాయం చేశారని అన్నారు. ఇక ముందు నుండి అక్రమాలకు పాల్పడే వారి పట్ల ఎలాంటి చర్యలు తీసుకున్న తమకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వారు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఆర్డీవో గంగయ్య, గనులు, భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, సీఐ, తహసిల్దార్, ఎస్సై మరియు ట్రాక్టర్ యాజమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై మంత్రి పొన్నం సమీక్ష

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ప్రతిపక్ష ఉనికి చాటుకోవడానికే రైతు రుణమాఫీ పై నిరసనలు తెలుపుతుంది..**

**- తెలంగాణలో ఉన్న ప్రతి రైతుకు విజ్ఞప్తి చేస్తున్న..**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అవి బిఆర్ఎస్ రైతులు ధర్నాలు కాదు..అది రాజకీయ కార్యకర్తల ధర్నాలు..రైతులు ఎవరు పాల్గొనద్దు. .రైతులను బిఆర్ఎస్ వంచించాలని చూస్తుంది. మొదటిసారిగా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఒకేసారి 2 లక్షల రుణమాఫీ చేశాం. మార్టిగేజ్ చేసుకున్న వారికి 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న వారికి ,2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి లోన్ తీసుకున్న వారికి మాత్రమే మాఫీ కాలేదు.క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అయింది.ఎవరికైనా రుణమాఫీ కానీ వారు ఉంటే రైతు వేదికల దగ్గర ,మండల వ్యవసాయ అధికారుల దగ్గర పిర్యాదు



చేయవచ్చు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వర్తిస్తుంది.రైతులు ఎవరు అధైర్య పడకండిబిఆర్ఎస్ ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వాన్ని బదనం చేయాలని రైతులతో రాజకీయం చేయాలని చూస్తున్నారు. బిఆర్ఎస్ వైఖరి రైతులంతా చూశారు.ఆర్టీసి లో మహిళలకు ఉచితంగా ఇస్తే ఆటో కార్మికుల భవిష్యత్ ఏమవుతుంది అన్నారు.ఇప్పుడేమో మహిళలను కించపరిచే విధంగా వీడియోలు తయారు చేసి డ్యాన్స్ లు చేసుకొమ్మంటున్నారు.వారి మానసిక స్థితిని అర్థం చేసుకొని రైతులు ఏ ఒక్కరూ కూడా బిఆర్ఎస్ ధర్నా లో పాల్గొనకూడదనీ విజ్ఞప్తి చేస్తున్నత్వరలోనే రైతు బంధు పై మీ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఇప్పటికే జిల్లాల వారీగా రైతు భరోసా పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నాం..ఇప్పటికే చరిత్రలో లేని విధంగా రైతు రుణమాఫీ చేశాం..రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రుణమాఫీ లబ్ధిదారులు ఎవరైనా రాని వారు ఉంటే అప్లికేషన్ పెట్టుకోవచ్చు..అందరూ సహకరించి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసించి విధంగా ముందుకు రావాలి.రేపటి ధర్నాలు పూర్తిగా రాజకీయమైన ధర్నాలు రైతులు ఎవరు పాల్గొనవద్దు..ఇది పూర్తిగా పొలిటికల్ డ్రామా గా అభివర్ణిస్తున్న..

# సామాజిక వైద్యశాలలో డయాలసిస్ సేవలు ప్రారంభించిన మంత్రి


**తెలంగాణ వీణ/మంథని:**బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో అమర్చిన పరికరాలు రోగులకు అందించే సేవలు తదితర వివరాలను వైద్య సిబ్బందిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటుచేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి డిప్యూటీ సీఎం, సీఎంలకు ప్రజల తరఫున నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇక్కడ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా వైద్యులు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని అదేవిధంగా మహాదేవపూర్ ఆసుపత్రిలో కూడా ఐదు పడకల డయాలసిస్ కేంద్రం రోగులకు సేవలు అందిస్తుందని మంత్రి



తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణ లో సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు వైద్యులు అందిస్తున్నారని అన్నారు. డయాల సిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. అదేవిధంగాగుంజపడుగు గ్రామంలో వైరల్ జ్వరాల కేసులు అధికంగా ఉన్నాయని మంత్రి తెలుసుకున్నారు. గుంజపడుగు గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఇంటింటికి సర్వే చేపట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని మంత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కావడం చాలా సంతోషకరమని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి, వి.హనుమా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మాయిలు మహిళల భద్రత కోసం టి సేఫ్ ఆప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు వారి రక్షణకై సీఎం రేవంత్ రెడ్డి టి సేఫ్ అనే ఆన్లైన్ ఆప్ ను ప్రారంభించారు.ఇప్పటివరకు 15,000 మందికిపైగా మహిళలు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకున్నా రన్నారు.మహిళల ప్రయాణ సమయంలో పని ప్రాంతాల్లో వారి భద్రత కోసం ఈ యాప్ పనిచేస్తోంది. అపాయంలో ఉన్న మహిళలను గుర్తించి వెంటనే పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకునేలా ఈ యాప్ పనిచేస్తోంది.స్మార్ట్ ఫోన్ లోనే కాకుండా సాధారణ ఫోన్ల ద్వారా కూడా టి సేఫ్ పనిచేస్తోంది. మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నా ఈ యాప్ ను అభినందిస్తూ హీరో మాధవన్ టి సేఫ్ ప్రచార వీడియోను తన ట్విట్టర్ లో పోస్ట్ చేశాడు.కోల్ కత్తా మహిళా డాక్టర్ హత్య నేపథ్యంలో టి సేఫ్ దేశ వ్యాప్తంగా మరోసారి చర్చలోకి వచ్చింది. టి సేఫ్ యాప్‌ను తమ రాష్ట్రంలో ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందు కొచ్చాయి.ఇతర రాష్ట్రాలకు టి సేఫ్ యాప్ ఆదర్శంగా మారటం ప్రముఖ హీరో మాధవన్ తన ట్విట్టర్ అకౌంట్లో టి సేఫ్ వీడియో ను అప్లోడ్ చేసి ప్రమోట్ చేయడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్త ం చేశారు. అమ్మాయిలు మహిళలు ఈ యాప్ ను వినియో గించాలనీ సూచించారు. మరింతగా ఈ యాప్ ను వినియోగం లోకి తేవాలని అధికారులకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.





# రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

**- ఆందోళనలు కాదు అధికారులను సంప్రదించండి**
**- కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మాజీ మంత్రి , బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** రుణమాఫీపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసి తీరుతామని  మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ కాంగ్రెస్ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతు సంఘాలకు, రైతు నాయకులకు విజ్ఞప్తి రైతు సమస్యలు పరిష్కరించడానికి మేం ఉన్నాం. ఆందోళనలు విరమించండి.మీ వద్దకు గ్రామాల నుండి వచ్చిన సమస్యలను మాకు గాని, కలెక్టర్ కి గాని తెలియజేయండి.మీరు మేము కలిసి రైతుల సమస్యలు పరిష్కరిద్దం రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాధాన్యత లేదు. మాకు దృష్టికి వచ్చిన వెంటనే ప్రతి మండలానికి నోడల్ అధికారిని నీయమించడం జరిగింది.నోడల్ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు మీ సమస్యల పరిష్కారానికి మీ వద్దకు వస్తారు. పది సంవత్సరాలు మోసం చేసిన పార్టీలను నమ్మకండి.పరేషాన్ కావాల్సిన అవసరం లేదు.31 వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఆందోళనలు అవసరం లేదు ప్రభుత్వం మీ గురించి ఆలోచిస్తుంది.సాంకేతిక కారణాల ద్వారా రైతుల ఇబ్బంది ప్రభుత్వ దృష్టికి వచ్చింది.పరిష్కరించి రుణమాఫీ చేస్తాం.బ్యాంక్ అధికారులకు ఆదేశాలు ఇచ్చం.అర్హులైన రైతుల వివరాలు ప్రభుత్వానికి పంపించండి.నేటి నుండి వరం రోజుల పాటు మీ గ్రామాలకు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు వస్తున్నారు.రుణమాఫీ కానీ వారు వివరాలు ఇవ్వండి.ప్రభుత్వ అధికారులు మీ గ్రామంలోని గ్రామపంచాయితీ కి ,రైతు వేదికలకు వస్తున్నారు. ఆందోళనకు దిగాల్సిన అవసరం లేదు.అధికారులకు వివరించండి.గత ప్రభుత్వం ( టిఆర్ఎస్) రైతాంగాన్ని మోసం చేసి రుణమాఫీ విషయంలో మాట తప్పింది.కానీ ఈ రోజు రెండు లక్షల రుణమాఫీ చేయడానికి సిద్ధంగా వున్న కాంగ్రెస్ పార్టీ ని బదనం చేయడానికి ప్రయత్నిస్తుంది.రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది.అర్హులైన అందరికీ రుణమాఫీ చేస్తాంఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి గా,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హ్యాందాన్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్న యువత

**- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**






**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి విజ్ఞప్తి మేరకు, కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సిద్ధమైన యువత,జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్ సారథ్యంలో,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు, సంసిద్ధత వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, తెలంగాణ రాష్ట్రంలో పాలన ప్రజాభిష్టం మేరకు, కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డితో చర్చలు జరిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి  ఆదరణ పెరుగుతున్న క్రమంలో, కాంగ్రెస్ పార్టీలో చేరే వారిని, శేరి సతీష్ రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తే, భవిష్యత్తులో వారికి రాజకీయ అవకాశాలు వస్తాయని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కృషి చేయాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలైనా ,కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించగలరని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో  సీనియర్ కాంగ్రెస్ నాయకులు, క్రిస్టియన్ మైనార్టీ నాయకుడు మేకల మైకేల్ , దేవ సహాయం రవి,వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, శేషగిరిరావు, కొమ్మ బాబు, సన్నీ, గణేష్, శివారెడ్డి,సంతోష్, సోను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన వారికి పూర్తి పరిహారం చెల్లించండి

**- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డినీ కోరిన యజమానులు**
**- వెంటనే చెల్లించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు సూచించిన నరేందర్‌రెడ్డి**

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ ప్రధాన రహదారి విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోయిన వారికి పూర్తి స్థాయి పరిహారం చెల్లించాలని పలువురు యజమానులు కోరారు. గత ప్రభుత్వం పరిహారం చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి అభివృద్ధి, విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోయిన యజమానులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఇంఛార్జి వేం నరేందర్‌రెడ్డిని కలిసి పరిహారం గురించి వివరించారు.రోడ్డు విస్తరణ, అభివృద్ధికి స్వచ్ఛందంగా భూములను ఇచ్చినట్టుగా తెలిపారు. ఆ సమయంలో  జీహెచ్‌ఎంసీ పరిహారం గజానికి కేవలం రూ.50 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. ఆ తర్వాత మిగతా యజమానులకు ఇదే జీహెచ్‌ఎంసీ గజానికి రూ.65వేల చొప్పున ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకే రకమైన ఆస్తులకు రెండు రకాల పరిహారం చెల్లించడంతో తాము తీవ్రంగా నష్టపోయామన్నారు. తమకు కూడా గజానికి రూ.65వేల చొప్పున పరిహారం చెల్లించేలా జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను ఆదేశించాలని కోరారు. వెంటనే జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలికి వేం నరేందర్‌రెడ్డి ఫోన్ చేసి వెంటనే పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భూ యజమానులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్  ,పూజల ప్రభాకర్, తిక్క ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.




## బిజేఆర్ నగర్లో కార్పొరేటర్ పర్యటన



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో బి జె ఆర్ నగర్  లో  కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,అధికారులతో కలిసి పరిశీలించారు కాలనీ వాసులు వర్షానికి డ్రేనేజి ఓవర్ ఫ్లో అవుతుందని సమస్య పరిష్కరించాలని కోరారు మంచినీరు కలుషిత మవుతు ందని సమస్య పరిష్కరించాలని కోరారు రోడ్డు గుంతల మయమైందని  కొత్త రోడ్డు వేయాలని అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరిం చాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో  ఏఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ నవీన్ వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, బాబు కిషోర్ సంతోష్ జంగరాజు డప్పు సాయి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గుండె పోటుతో ఏఎస్ఐ మృతి



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** నిజామాబాద్ వన్ టౌన్ ఏ ఎస్ ఐ దత్తద్రి 56 ఇంట్లో వ్యాయామం చేస్తుండగా గుండె పోటుతో మృతి చెందాడు.బుధవారం నగరంలోని గాయత్రి నగర్‌లో నివాసం ఉంటున్న ఏఎస్ఐ దిన చర్యలో భాగంగా ఉదయం 6 గంటల ప్రాంతంలో వ్యాయామం చేస్తున్నాడు. ఈ క్రమంలో హటాత్తుగా గుండె పోటుకు గురై ఒక్కసారిగా కుప్ప కూలడంతో కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు.వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.అంతకు ముందు బోధన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి,పదోన్నతి లో భాగంగా2 సంవత్సరాలుగా వన్ టౌన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. ఏ ఎస్ ఐ మృతి విషయం తెల్సుకున్న తోటి పోలీస్ సిబ్బంది షాక్ కు గురయ్యారు.

## తిరుమలలో భక్తులు, స్థానికులు నీటిని పొదుపుగా వినియోగించాలి

**- తిరుమలలో ప్రస్తుతం నీరు 130 రోజులకు మాత్రమే ఉంది:టీటీడీ**

**తెలంగాణ వీణ/తిరుమల:** ఇప్పటి వరకు కురిసిన తక్కువ వర్షపాతం కారణంగా తిరుమలలోని స్థానికులు మరియు యాత్రికుల నీటి అవసరాలను తీర్చడానికి, తిరుమలలోని ఐదు ప్రధాన డ్యామ్‌లలో లభ్యమయ్యే నీరు రాబోయే 120-130 రోజుల అవసరాలకు మాత్రమే సరిపోతుంది అని టీటీడీ పేర్కొనింది. తిరుమలలో ప్రతిరోజూ దాదాపు 43 లక్షల గ్యాలన్ల నీటిని వినియోగిస్తున్నారు. అందులో 18 లక్షల గాలన్లు తిరుమల డ్యామ్‌ల నుండి మిగిలిన నీరు తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుండి సేకరించబడుతుంది. తిరుమలలోని గోగర్భం, ఆకాశ గంగ, పాప వినాశనం, కుమారధార, పసుపుధార డ్యామ్‌ల మొత్తం నిల్వ సామర్థ్యం 14,304 లక్షల గ్యాలన్లు కాగా, ప్రస్తుతం తిరుమలలో కేవలం 5,800 లక్షల గ్యాలన్ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.అక్టోబరు 4 నుంచి 12 వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలను సందర్శించే వేలాది మంది భక్తుల ప్రయోజనాల దృష్ట్యా, నీటి వృథాను అరికట్టాలని, అలాగే నీటి వినియోగాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు తీసుకోవాలని టిటిడి నిర్ణయించి భక్తులతో పాటు స్థానికులకు విజ్ఞప్తి చేస్తోంది.ఈ మేరకు భక్తులు, స్థానికులు నీటిని అనవసరంగా వృథా చేయకుండాపొదుపుగా వినియోగించుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## త్వరగతిన తిరిగి 2024 కొత్త పంట రుణాలు ఇవ్వాలి

- **రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు**

**తెలంగాణ వీణ/హనుమకొండ, ఆగస్టు 21:** రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. బుధవారం తెలంగాణ రాష్ట్రంలోనీ జిల్లా సహకార బ్యాంకుల సీఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన టేస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా  సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్ ల సీఈఓ లతో, బ్యాంక్ సిబ్బంది తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...  అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్‌లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో త్వరగతిన సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. అర్హులైన రైతుల యొక్క రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వాన్ని ప్రదర్శించిన సంఘాల సిబ్బందిని భాద్యులను చేయవలసిందిగా సంబధిత డిసిఓ లకు సమాచారం ఇవ్వాలని బ్యాంక్ సీఈఓలను ఆదేశించారు. ప్రతి సంఘాలను సందర్శించి ఋణ మాఫీ పొందిన రైతులకు విలైనంత త్వరగా తిరిగి రెన్యువల్ చేయాల్సిందిగా తద్వారా రైతులకు వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి ఇబ్బందులు తలెత్తకుండా సాగు చేస్తారని సూచించారు. లోన్ రికవరీ, పాలసీ మార్గ దర్శకాలపై,విద్య రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, బంగారం రుణాలు,డిపాజిట్స్ పై వారు సమీక్ష చేయడం జరిగింది.ఈ సమావేశంలో టేస్కాబ్ సిజిఎం జ్యోతి, జిఎం సురేఖ, డీజీఎంలు సిబ్బంది పాల్గొన్నారు.



## ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేర్యాల బంధు విజయవంతం



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** కేంద్ర ప్రభుత్వం ఎస్సీలను, వాటి ఉప కులాలను విభజించి పాలించే ఆలోచన మానుకోవాలి సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరే కిస్తూ పార్లమెంట్లో 1/3 మెజారిటీతో చేయాల్సిన చట్టాన్ని సుప్రీం కోర్టుని ఏకపక్ష తీర్పుని ఇవ్వడం జరిగింది అని విమర్శించడం జరిగింది. దీని వల్ల ఎస్సీ లకు ఎస్సీ ఉపకులాలకు తీరని అన్యాయం జరుగు తుందని విద్య ఉద్యోగ రిజర్వేషన్లలో యువత నష్టపోతుందని సామాజిక వర్గం సుప్రీంతీర్పు ద్వారా ఇంకా వెనకబడిపోతుందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరుచుకొని ఎస్సీలను విభజించి పాలించే ఆలోచన ధోరణి మానుకోవాలని అన్నారు.

## యాదాద్రి ఆలయాన్ని సందర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పెల్లి శంకర్





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పెల్లి శంకర్ కుటుంబ సమేతంగా బుధవారం ప్రసిద్ధ పుణ్య క్షేత్రం యాదాద్రిని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అర్చకులు ఆశీర్వచనం జరిపి స్వామివారి ప్రసాదం అభిషేకం లడ్డు, శేషవస్త్రం అందజేశారు.

## మెట్టుగూడలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పెట్టు గూడా డివిజన్లో జిహెచ్ఎంసీ పార్క్ ను మెట్టుగూడలో ఒపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి శారదామల్లేష్,మేకల సారంగపాణి, మహంకాళి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిరాచమల్ల కృష్ణమూర్తి, కే యం ప్రభు గుప్తా, హరి, వీరన్న, ఎస్. మహేష్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్, శ్రీధర్ రావు, రాజేష్ నాయర్, అనిత, అనూష,రాజేశ్వరి, రవీందర్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్. జే ప్రకాష్, గంగాధర్, ఆకార రమేష్, సంపత్, రాము వర్మ,రాజేష్ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి విజయ్, బాబు, ఆదర్శ్,మేకల కీర్తి హర్ష, మంజుల సరోజ, భానుమతి, అనుష, హనుమంతు, గణేష్, శ్రీనివాస్ పుష్పక్, రామకృష్ణ, ఇంద్ర. తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నిజామాబాద్‌లో భద్రాచల ముత్యాల తలంబ్రాల పంపిణి

**- గజ్వేల్ రామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ**





**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ 25సంవత్సరాల నుండి చేస్తున్న అధ్యాత్మిక సేవలకు గాను భద్రాచల దేవస్థానం ఎ సంస్థకు ఇవ్వని 100కిలోల ముత్యాల తలంబ్రాలు రామకోటి సంస్థకు అందించారు. నిజామాబాద్ లోని కోటగల్లి హనుమాన్ మందిరంలో ముత్యాల తలంబ్రాల పంపిణి చేశారు. 2గంటల పాటు భక్తులచే రామనామ స్మరణ చేయించి, తలంబ్రాల విశిష్టత తెలియజేసి అనంతరం సంస్థ వ్యవస్థాపక, అధ్యకులు అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కళ్యాణానికి గోటితో ఒడ్లు ఒలిచి తలంబ్రాలుగా తయారుచేసి భద్రాచలం అందించిన ఘనత ఈ నిజామాబాద్ భక్తులది అని అన్నారు. అందుకే సాక్షాత్తు భద్రాచల తలంబ్రాలు అందించడం జరిగిందన్నారు. అంతరం భక్తులు మాట్లాడుతూ మేము భద్రాచలం పోలేక పోయిన కూడ మాకు భద్రాచల ముత్యాల తలంబ్రాలు అందడం అన్నో జన్మల పుణ్యఫలమో అన్నారు. రామకోటి రామరాజు చేతుల మీదుగా మాకు అందించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విష్ణు పంతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలు సజావుగా సాగేలా భారీ బందోబస్తు

**- నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: రాచకొండ సీపీ సుధీర్ బాబు**

**- గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం**



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** త్వరలో ప్రారంభం కానున్న గణేశ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు, , రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు ఇతర అధికారులతో నేరేడ్మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసు అధికారులకు కమిషనర్ గారు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ గారు సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని, సీసీటీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. గణేష్ మండపంలో రోజంతా కనీసం ఇద్దరు వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యతగల వైర్లను ఉపయోగించేలా చోరవ తీసుకొవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొవాలని ఆదేశించారు. ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని తెలిపారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ప్రజలు గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వదంతులను ప్రజలు నమ్మవద్దన్నారు. సోషల్ మీడియా తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామని, తప్పుడు వదంతులు వ్యాప్తిచేసే వారిమీద చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా GHMC అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. గణేష్ వేడుకలను నిర్విఘ్నంగా, ఘనంగా, గౌరవప్రదంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ, డిసిపి ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర , డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్బి కరుణాకర్, డిసిపి క్రైం అరవింద్ బాబు, ఎస్వోటీ డిసిపిలు రమణ రెడ్డి, మురళీధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సిద్ధం బచ్చన్ మన బచావో ఆందోళన్...

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 21:** మంత్రి సీతక్క తో భేటీ అయిన పిల్లల హక్కుల కోసం నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థి నేతృత్వంలో పనిచేస్తున్న బచ్‌పన్ బచావో ఆందోళన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీమతి సంపూర్ణ బెహరా, ధనంజయ్ తింగాల్, ప్రతినిధులు వి ఎస్ శుక్లా, చందన, వెంకటేశ్వర్లుబాల కార్మికులు, బాల్య వివాహాలకి వ్యతిరేకంగా పని చేస్తున్న బచ్‌పన్ బచావో ఆందోళన్‌తమ కార్యక్రమాల వివరాలను మంత్రిగా వివరించిన ప్రతినిధులుబాలల హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందించిన ప్రతినిధులుకైలాష్ సత్యార్థి రాసిన పుస్తకాన్ని మంత్రి సీతక్కరించిన ప్రతినిధులుతెలంగాణ ప్రభుత్వం తో కలిసి పనిచేయడానికి ఆసక్తి కనబరిచిన బచ్‌పన్ బచావో ఆందోళన్.



## విద్యుత్తు వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక : డిఈ సురేష్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమన్ని 23వ శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వనస్థలిపురం సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వ హిస్తు న్నట్లు చంపాపేట డివిజన్ విద్యుత్ శాఖ డిఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ఎఫ్ చైర్ ర్సన్ . టెక్నికల్ సభ్యులు, ఫైనాన్స్ సభ్యులు, కన్స్యూమర్ ఎఫైర్స్ సభ్యులు హాజరు అవుతారని తెలపారు. దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లుల హెచ్చు తగ్గులు తదితర సమస్యల గురించి వినియోగదారులు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని డి సురేష్ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈ. సురేష్ తెలిపారు.



# బాబర్ అజామ్ చెత్త రికార్డు.. కెరీర్‌లో చెరగని మచ్చ



రావల్పిండి వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ ఎదుర్కొన్న రెండో బంతికే డకౌటయ్యాడు. షోరిపుల్ ఇస్లామ్ వేసిన బంతిని లెగ్‌సైడ్ వైపు షాట్‌కు యత్నించి వికెట్ కీపర్ లిటన్ దాస్ చేతికి చిక్కాడు.లిటన్ దాస్ కుడివైపునకు అద్భుతంగా డైవ్ చేస్తూ ఒంటిచేత్తో క్యాచ్‌ను అందుకున్నాడు.అయితే డకౌట్ అయిన బాబర్ అజామ్ ఈ క్రమంలో కోరుకోని రికార్డు నమోదు చేశాడు. స్వదేశంలో టెస్టుల్లో బాబర్ డకౌటవ్వడం ఇదే తొలిసారి. మొత్తంగా అతని టెస్టు కెరీర్‌లో ఎనిమిదో సారి పరుగులేమి చేయకుండా పెవిలియన్‌కు చేరాడు. 2021లో హరారేలో జింబాబ్వే చేతిలో డకౌటైన తర్వాత ఖాతా తెరవకుండా ఔటవ్వడం ఇదే ప్రథమం.వన్డే వరల్డ్ కప్-2023లో పాకిస్థాన్ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ బాబార్ అజామ్ అన్ని ఫార్మాట్లకు కెప్టెన్సీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. అయితే టీ20 వరల్డ్ కప్-2024కు అజామ్‌కు మరోసారి సారథి బాధ్యతలు అందించారు. ఈ మెగాటోర్నీలో పాకిస్థాన్ దారుణంగా విఫలమైంది. గ్రూప్ స్టేజ్‌లోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది.29 ఏళ్ల బాబర్ అజామ్ 53 టెస్టులు, 117 వన్డేలు, 123 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 3898 పరుగులు, వన్డేల్లో 5729, టీ20ల్లో 4145 పరుగులు చేశాడు. ఇక పాకిస్థాన్-బంగ్లాదేశ్ టెస్టు విషయానికొస్తే..మొదటి రోజు ఆటకు వరుణుడు తీవ్రంగా ఆటంకం కలిగించడంతో 41 ఓవర్ల పాటు మాత్రమే ఆట కొనసాగింది. తొలి రోజు ఆట ముగిసేసమయానికి పాకిస్థాన్ నాలుగు వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది.బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగడంతో పాకిస్థాన్ 16 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. అబ్దుల్లా షఫీకీ (2), షాన్ మసూద్ (6), బాబర్ అజామ్ (డకౌట్) నిరాశపరిచారు. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన సౌద్ షకీల్ (57 నాటౌట్‌బీ 92 బంతుల్లో, 5 ఫోర్లు)తో కలిసి ఓపెనర్ సయీమ్ అయుబ్ (56బీ 98 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. వీరిద్దరు అర్ధశతకాలు సాధించి నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదుచేశారు.

# ఆస్ట్రేలియా భయపడేలా బీసీసీఐ ప్రత్యేక వ్యూహం.. బరిలోకి చిరుత!

‘యాషెష్ కన్నా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తక్కువేం కాదు’.. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఇవి. ఐసీసీ ట్రోఫీని మినహాయించి క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూసే ట్రోఫీ యాషెస్.ఈ సిరీస్ ఇంగ్లండ్-ఆస్ట్రేలియా ప్రతిష్టాత్మకంగా భావిస్తూ పోరాడుతుంటుంది. అదే స్థాయిలో భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫికీ కూడా ఇప్పుడు ప్రత్యేక ఆదరణ లభిస్తోంది.ప్రపంచంలో తమను మించిన ప్లేయర్లు లేరని మురిసిపోయే ఆస్ట్రేలియన్లను.. వాళ్ల సొంతగడ్డపై టీమిండియా వరుసగా ఓడిస్తుండటంతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి విశేష ఆదరణ పెరిగిపోతుంది. 2016 నుంచి భారత్‌దే ఈ సిరీస్. అయితే ఈ సారి తమ పరువు కాపాడుకోవాలని ఆస్ట్రేలియా పగతో రగిలిపోతుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కూడా ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది.ఆస్ట్రేలియా పర్యటన కోసం మహ్మద్ షమిని రంగంలోకి దింపుతోంది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం చీలమండల గాయంతో జట్టుకు షమి దూరమైన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్, న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌లో షమి రీఎంట్రీ ఇస్తాడని ప్రచారం



జోరుగా సాగుతోంది. కానీ ఆస్ట్రేలియా గడ్డపైనే షమి పునరాగమనం చేయనున్నాడని బీసీసీఐ వర్గాలు తాజాగా స్పష్టం చేశాయి.గతంలో వన్డే వరల్డ్ కప్ ముంగిట బుమ్రాను తీసుకువచ్చినట్లుగా షమిని తిరిగి భారత జట్టులో చేర్చలేమని, టెస్టు సిరీస్ కావడంతో చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నామని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. ”షమి ఆటకు దూరమై చాలా కాలం గడిచింది. అతను ఆటతో సజావుగా కలిసిపోవాలి. బుమ్రా రీఎంట్రీ విషయంలో.. ఐర్లాండ్ టీ20 సిరీస్ ఆడించాం. బుమ్రా పనిభారాన్ని క్రమంగా పెంచడానికి అది మాకు వీలుపడింది””కానీ షమి విషయంలో అలా కాదు. ఇది టెస్టు క్రికెట్. అక్కడ సుదీర్ఘ స్పెల్స్ వేయాల్సి ఉంటుంది. దీంతో దశల వారీగా షమితో పనిచేయాలి. ఆస్ట్రేలియా పర్యటననే అంతిమ లక్ష్యం” అని బీసీసీఐ అధికారి పేర్కొన్నారు. అక్టోబర్-నవంబర్‌లో మెల్‌బోర్న్‌లో జరిగే ఇండియా-ఏ మ్యాచ్‌ల్లో షమిని బరిలోకి దించేలా బీసీసీఐ ప్రణాళిక రచిస్తోంది. ఆస్ట్రేలియా గడ్డపై షమికి మెరుగైన రికార్డు ఉంది. ఎనిమిది టెస్టులు ఆడిన అతను 32 సగటుతో ఏకంగా 31 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు అయిదు వికెట్లు తీశాడు. అందుకే షమి విషయంలో బీసీసీఐ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.కాగా, నవంబర్ 22 నుంచి భారత్-ఆస్ట్రేలియా అయిదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టు పెర్త్ వేదికగా నవంబర్ 22-26 వరకు జరగనుంది. అలాగే అడిలైడ్ వేదికగా పింక్ బాల్ టెస్టు డిసెంబర్ 6-10 వరకు, బ్రిస్బేన్ వేదికగా డిసెంబర్ 14-18 వరకు మూడో టెస్టు, డిసెంబర్ 26-30 వరకు బాక్సింగ్ డే టెస్టు, సిడ్నీ వేదికగా జనవరి 3 నుంచి 7 వరకు ఆఖరి టెస్టు జరగనుంది.



# వరల్డ్ కప్ ట్రోఫీకి ప్రత్యేక పూజలు, హారతి..

పొట్టి ప్రపంచ కప్ విజయంతో భారత జట్టు 14 ఏండ్ల నిరీక్షణకు తెరపడింది. బార్బడోస్ వేదికపై సగర్వంగా ట్రోఫీని అందుకున్న టీమిండియా యావత్ భారతావనిని పులకింపజేసింది.మెన్ ఇన్ బ్లూకు ఇది రెండో టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ కాగా.. మొత్తంగా నాలుగో వరల్డ్ కప్. అందుకని ఈ ట్రోఫీకి భారత కెప్టెన రోహిత్ శర్మ ప్రత్యేక పూజులు చేయించాడు. అది కూడా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సిద్ధి వినాకుడి ఆలయంలో.భారత కెప్టెన్ రోహిత్, బీసీసీఐ సెక్రటరీ జై షాలు ముంబైలోని బుధవారం సిద్ధి వినాయకుడిని దర్శించుకున్నారు. తమ వెంట తీసుకొచ్చిన ఆ వరల్డ్ కప్ ట్రోఫీని రోహిత్, షాలు విఘ్నేశ్వరుడి సన్నిధిలో పెట్టారు. దాంతో, అక్కడి అర్చకులు ప్రపంచ కప్ ట్రోఫికి ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు.అనంతరం గణనాథుని కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ భారత జట్టుపై ఉండాలని రోహిత్, షాలు ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు టీమిండియా సారథి, షాలను గులాబీ రంగు షాలువాలతో సన్మానించారు.ముంబైలోని సిద్ధి వినాయక దేవాలయం ఎంత పాపులరో తెలిసిందే. దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశీయులు కూడా ఈ గుడిని సందర్శించి పులకించిపోతారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా పేరొందిన సిద్ధి వినాయకుడి అంటే భారత్‌లోని పలువురు వ్యాపారవేత్తలు, బాలీవుడ్ తారలు, క్రికెటర్లకు ఓ సెంటిమెంట్

# శ్రీజేష్‌కు రూ.2 కోట్ల భారీ నజరానా.. ప్రకటించిన కేరళ సర్కార్



భారత స్టార్ హాకీ గోల్ కీపర్ పీఆర్ శ్రీజేష్ తన 18 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌ను ఘనంగా ముగించిన సంగతి తెలిసిందే. ప్యారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన తర్వాత శ్రీజేష్ అంతర్జాతీయ హాకీకీ వీడ్కోలు పలికాడు.ఈ నేపథ్యంలో శ్రీజేష్‌కు కేరళ ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. అతడికి రూ.2 కోట్ల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు కేరళ సర్కార్ వెల్లడించింది. బుధవారం ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.‘భారత హాకీ జట్టులో సభ్యుడు, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన శ్రీజేశ్‌కు రెండు కోట్ల రూపాయలు బహుమతిగా అందిస్తున్నాం’ అని సీఎంఓ ప్రకటనలో పేర్కొంది.ప్యారిస్‌లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించడంలో శ్రీజేష్‌ది కీలక పాత్ర. ముఖ్యంగా బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీజేష్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. కోట గోడలా నిలిచిన శ్రీజేష్ బ్రిటన్‌కు ఎక్స్‌ట్రా గోల్ చేసే ఛాన్స్ ఇవ్వలేదు. కాగా తన 18 ఏళ్ల కెరీర్‌లో శ్రీజేష్ భారత్ తరఫున 336 మ్యాచ్‌లు ఆడాడు.

# కోహ్లి మారిపోయాడనేది అబద్ధం: అమిత్ మిశ్రాకు కౌంటర్ ఇచ్చిన చావ్లా



ఫేమ్ వచ్చిన తర్వాత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి మారిపోయాడని సీనియర్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గత నెలలో సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యాఖ్యలను మరో సీనియర్ స్పిన్నర్ పీయూష్ చావ్లా ఖండించాడు.కోహ్లి ఏం మారలేదని, గతంలో ఉన్నట్లుగానే అందరితో మంచిగా ఉన్నాడని చావ్లా తెలిపాడు.అసలేం జరిగిందంటే..ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న అమిత్ మిశ్రా కోహ్లిపై ఘాటు విమర్శలు చేశాడు. రోహిత్ శర్మతో పోలుస్తూ కోహ్లి వ్యవహార శైలి బాగోలేదని, డబ్బు, ఫేమ్‌తో మారిపోయాడని మిశ్రా అన్నాడు. కెప్టెన్సీకి ముందు కోహ్లి ఒకలా, తర్వాత మరోలా ఉన్నాడని తెలిపాడు. కానీ రోహిత్ మాత్రం ఎప్పటికీ ఒకేలా ఉన్నాడని, హిట్‌మ్యాన్ స్వభావం ఏం మారలేదని పేర్కొన్నాడు.ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. అమిత్ మిశ్రా వ్యాఖ్యలను కొందరు నేరుగా, మరికొందరు పరోక్షంగా ఖండించారు. తాజాగా ఆ జాబితాలో పీయూష్ చావ్లా చేరాడు. అమిత్ మిశ్రాకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నట్లుగా కోహ్లి గురించి వివరించాడు. ”గత 10-15 ఏళ్లు మందు విరాట్ కోహ్లి ఎలా ఉన్నాడో.. ఇప్పుడు అలానే ఉన్నాడు. అతనితో నా అనుభవం ఎప్పుడూ మంచిగానే ఉంది. మేం మంచి స్నేహితులం””ఆసియా కప్ జరుగుతున్న సమయంలో విరాట్ కోహ్లి బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నాడు. అదే సమయంలో కామెంటరీ స్టింట్ కోసం నేను అక్కడే ఉన్నాను. కోహ్లి నా దగ్గరకు వచ్చి.. ‘చావ్లా.. తినడానికి ఏమైనా ఆర్డర్ ఇద్దాం’ అన్నాడు. గత 15 ఏళ్ల క్రితం కూడా కోహ్లి అలానే నాతో మాట్లాడేవాడు” అని చావ్లా గుర్తుచేసుకున్నాడు.కాగా, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం విరామం తీసుకున్న విరాట్ కోహ్లి.. టీమిండియా నయా కోచ్ గౌతమ్ గంభీర్ అభ్యర్థన మేరకు శ్రీలంక వన్డే సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. అయితే లంకతో జరిగిన సిరీస్‌లో కోహ్లి విఫలమయ్యాడు. 24, 14, 20 పరుగుల మాత్రమే చేశాడు. సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు కోహ్లి తిరిగి తన బ్యాటుకు పనిచెప్పనున్నాడు.

# ఫొటోగ్రాఫర్లకు షాకిచ్చిన సచిన్...

భారత లెజెండరీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ ఆటకు వీడ్కోలు పలికి 11 ఏండ్లు గడుస్తున్నా.. అతడి ఆకర్షణ మాత్రం ఇసుమంత కూడా తగ్గలేదు.సచిన్ ఎక్కడ కంటపడినా ఫొటోగ్రాఫర్లు తమ కెమెరాలకు పని చెబుతూనే ఉన్నారు. అలాంటిది ఈ దిగ్గజ ఆటగాడు ఫొటోగ్రాఫర్లకు ఊహించని షాకిచ్చాడు. అసలేం జరిగిందంటే..? తాజాగా బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ ఎకా లఖానీ ఎంగేజ్‌మెంట్‌కు సచిన్ కుటుంబసమేతంగా వెళ్లాడు. భార్య అంజలి, కూతురు సారా టెండూల్కర్‌తో కలిసి ఆ వేడుకకు హాజర య్యాడు. అక్కడ మాస్టర్ బ్లాస్టర్ ఫ్యామిలీతో పాటు కెమెరాలకు ఫోజిచ్చాడు.ఫొటోగ్రాఫర్లు సారా సోలో ఫొటో తీయాలనుకున్నారు. అయితే.. సచిన్ మాత్రం వాళ్ల ఆశలపై నీళ్లు చల్లాడు. కూతురు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ‘నో’ అని చెప్పాడు.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

## టాలెంట్‌కు వేదికగా సోషల్ మీడియా

**- ఇమాన్వీ ఎంపికపై హను రాఘవపూడి**



ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా కోసం కథానాయికగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ ఎస్మాయిల్‌ను చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో కథానాయికగా ఆమెను ఎంచుకోవడంపై దర్శకుడు హను రాఘవపూడి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల వల్ల కొత్త టాలెంట్‌ను వెతికి పట్టుకోవడం సులభమైందన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో కొత్త టాలెంట్‌ను వెలికితీయడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తమ కథకు అనుగుణంగా నటీనటులను ఎంపిక చేసుకోవడంలో ఫిల్మ్‌మేకర్స్‌కు సోషల్‌మీడియా ఎంతో సాయం చేస్తుంది. ఇమాన్వీ అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది. అందుకే ఆమెకు ఒక అవకాశం ఇవ్వాలనుకున్నా అని హను చెప్పారు. ఆడిషన్స్, స్క్రీన్ టెస్ట్ అనంతరమే ఆమెను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆమెను సెలెక్ట్ చేయడం తన ఒక్కడి నిర్ణయం కాదని.. చిత్రబృందం మొత్తం నిర్ణయమని ఆయన తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగింది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇమాన్వీ విషయానికి వస్తే.. ఇన్‌స్టాగ్రామ్ స్టార్‌గా ఆమె యువతకు సుపరిచితురాలు. హిందీతో పాటు, తెలుగు, తమిళ పాటలకూ ఆమె వేసే స్టెప్‌లు ఎంతగానో అలరిస్తాయి. దాదాపు 7 లక్షల మంది ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ఆ సంఖ్య మరింత పెరిగింది.

## పుష్ప-2 పై రూమర్స్ కంటిన్యూ...

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహగానలు ఈ చిత్రంపై వున్నాయి. అంతేకాదు మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలీకి మనస్పర్థలు వచ్చాయని అల్లు అర్జున్ తన ఫ్రెండ్ కోసం వైసీపీ అభ్యర్థిని సపోర్ట్ చేయడంతో బన్నీని మెగా క్యాంప్ దూరం పెట్టిందని ఇలా రకరకాల ప్రచారాలు వున్నాయి.అయితే ఇవన్నీ అసత్య ప్రచారాలన్నీ పలు సార్లు మెగాస్టార్ కాంపౌండ్, అల్లు ఫ్యామిలీ వాళ్లు చెప్పినా.. రూమర్స్ ఆగడం లేదు.




## భారతీయ చిత్రపరిశ్రమపై చిన్నచూపు: రిషబ్ శెట్టి

బాలీవుడ్ చిత్రపరిశ్రమపై కాంతార హీరో సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భారతదేశాన్ని బాలీవుడ్ చిత్రాలు తక్కువ చేసి చూపిస్తున్నాయన్నారు. ఇటీవలే ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారతీయ సినిమాలు, ముఖ్యంగా బాలీవుడ్ చిత్రాలు భారతదేశాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాయి. ఈ కళాత్మక చిత్రాలను గ్లోబల్ ఈవెంట్‌లకు ఆహ్వానిస్తారు. రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతారు. నా దేశం, నా రాష్ట్రం, నా భాష.. వీటన్నింటి గురించి సానుకూలంగా ఎందుకు చూపించకూడదు..? దేశం గర్వపడేలా సినిమాలు తీయాలని ప్రయత్నిస్తున్నాను. నా సినిమాల ద్వారా భారతదేశాన్ని పాజిటివ్ నోట్‌లో చూపించాలనుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు. రిషబ్ శెట్టి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రిషభ్ శెట్టి తెరకెక్కించిన 'కాంతార' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లోనూ ఈ చిత్రం సత్తా చాటింది. ఈ సినిమాలో నటనకు గానూ రిషబ్ షెట్టి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు గెలుచుకోవడమే కాకుండా.. ఉత్తమ ప్రేక్షక ఆదరణ అందించిన చిత్రంగా కాంతార నిలిచింది. దీంతో రిషబ్ శెట్టిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.


















Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written